# రేపు మాపు అను ఒక విడాకుల కథ

కథ

పెద్దింటి అశోక్‌కుమార్

నేనొక లాయర్‌ను. అందరు వకీల్ సాబ్ అంటరు. ఊర్లె పెద్దమనిషిని గూడా. మీకు తెలుసుగదా! తెలువకున్నా మొన్న అందరికి తెలిసే ఉంటది. అన్ని పేపర్లల్ల రానే వచ్చె. ఒకటి రెండు చానల్లల్ల వచ్చిందట. ఇక్కడ లోకల్ టీవీ అయితే పని గట్టుకుని పుకారు జేసె. సరె. అది నా మంచికే అనుకో.

ఏ విషయంలోనూ నేను అగపడను. అవుతుందని చెప్పి సంతోషపెట్టను. కాదని చెప్పి కలవరపెట్టను. అశ్వత్థామ హాతో హాతః నరో కుంజరో... అంతే! అది ఎలా ఉంటుందంటే మీకో చిన్న ఉదాహరణ చెప్పితే గాని అర్థం కాదు.

ఇద్దరు జీతగాళ్లను పిలిచి దొరగారు గుర్రపు బండిని తుడువుమన్నడట. ఒక జీతగాని మనసులో దొర ఊరికి పోతే బాగుండుననుకుంటుండు. ఇంకొకడు పోకుంటే బాగుండుననుకుంటుండు. ఎట్ల అడగాలె అని ఆలోచిస్తున్నప్పుడు ఆ ఊరి సేటు వచ్చి 'దొరగారూ బండి తుడుస్తున్నరు ఊరికా' అన్నడు. దొర నవ్వుతూ 'ఊరికే' అన్నడు. అప్పుడు సూడు. ఇద్దరు జీతగాళ్లకు పట్టరాని సంతోషం. నా మాటలు అట్లుంటయి.

సమస్యలన్నింటికి కోర్టులకంటే కాలమే మంచి తీర్పు చెప్పుతదని నా నమ్మకం. మొన్న నేను చేసింది అదే! ఇడుపు కాయిదాల కేసు. కొత్తగ పెండ్లయిందట. కొన్ని రోజులు ఆగుదామని నోటీసు ఇయ్యలేదు. ఒకనాడు టేబుల్ మీద ఫైలు కనబడితే నోటీసు ఇచ్చిన. లబలబ మొత్తుకుంట ఆలుమగలు ఉరికచ్చిండ్రు. అప్పటికి ముగ్గురు పిల్లలయిండ్రట. పేపరోళ్లు బదునాం జేసింది అదే.

మీకు ఈ సంగతి ఇప్పుడెందుకు చెబుతున్నానంటే ఇంతకంటే విచిత్రమైన కేసు ఇంకొకటుంది. అదీ విడాకుల కేసే. మా వకీళ్ల కొందరు పీజుకు కక్కుర్తిపడి ఏడాది లోపే పని చేసిపెడుతరు. నేను అట్లగాదు గదా! ఇన్నేండ్ల సర్వీసుల ఇడిపిచ్చి కాయిదాలు చేతుల వెట్టినయి ఏళ్లమీద లెక్కపెట్టచ్చు.

నేను ఇప్పుడు చెప్పుతున్న విచిత్రమైన కేసు అందులో ఒక్కటి. అసలు చెయ్యకనే పోదుంటిని. నాకు అప్పీలు చేసిన్నాడు ఆమె పిల్లలు చిన్నోళ్లు. ఎంత చిన్నోళ్లంటే పాలు దాగే పసి గుడ్లు. వాళ్లు చిన్నపిల్లలు గదా అని నేను తొందరపడలేదు.

నేను ఇడుపుగాయిదం చేతుల వెట్టేనాటికి ఆ పిల్లలకు పిల్లలు. అప్పుడు గూడా నేను తొందర పడకపోదును గాని ఆ పిల్లలే వినలేదు. తమ తల్లికి విడాకులు కోరుతూ నాతో వాదం పెట్టుకున్నరు. అన్ని సంవత్సరాల తర్వాత తల్లిగాదు... పిల్లలు గూడా విడాకులు కోరుతున్నరంటే ఆమెది న్యాయమైన కోరికనే అనిపించింది. అప్పటికి ఊర్లె నలుగురు పెద్దమనుషులను అడిగే చేసిన్ననుకో!

విడగొట్టేముందు నేను కొంత బాధపడ్డ. ఈమె బతుకు ఎటుగాకుంట అయితదనుకున్న. సరే! అంతటితో ఆమెను మరిచిపోయిన. ఇక్కడ నాకున్న ఒక విచిత్రమయిన అలవాటును మీకు చెప్పాలె. ఎందుకంటే ఆ అలవాటు వల్లనే ఈ కథను మీకు చెబుతున్న. అలవాటు అనేకంటే కోరిక అంటే బాగుంటది.

ప్రతీ ఆదివారం పొద్దున కూరగాయల మార్కెట్‌లో గంటల తరబడి తిరుగుత. సాయంత్రం బార్ల ముందు, బస్టాండులో గంటల తరబడి కూర్చుంట. నా దగ్గరికి వచ్చి విడిపోయిన జంటలు, కలిసిపోయిన జంటలు కనిపిస్తరు. వాళ్లు ఎలా ఉన్నరో చూస్త. వారి జీవితాలను పరిశీలిస్త.


నాకు జ్ఞాపకశక్తి ఎక్కువ. ఒక్కసారి చూస్తే చాలు. ఆ వ్యక్తి ఎక్కడ ఎప్పుడు కనిపించినా పేరుతో సహా చెప్పగలను. అట్లా విడాకుల కోసం నా వద్దకు వచ్చే జంటలను బాగా గుర్తుపట్టగలను.

అనుకోకుండా ఒకసారి గంగమ్మ జాతరకు పోయిన. నడీ వాగులగుడి. వాగుల నీళ్లు గాదు. ఇసుక గూడా లేదు. తేలిన మొర గడ్డల మీద కూర్చున్న. ప్యాలాల ముద్దలమ్ముతూ వచ్చింది ఒకావిడ. ముద్దలు తినక ఎన్ని రోజులయిందని ఐదు రూపాయలిస్తే మూడు ముద్దలిచ్చి వెదికి వెదికి ఆటాన బిళ్ల ఇచ్చిపోయింది.

'అంత వెదికే బదులు ఓ ముద్ద ఇచ్చినా లేదంటే వెళ్లిపోయినా నేను అడిగేవాన్ని కాదు గదా' అంటూ ఆమె దిక్కు చూసిన.

'లెక్క లెక్కే... అక్క అక్కే' అనుకుంట పోయింది.





ఆ కంఠం కంచు మోగినట్టుంది. ఆమెను చూడకుంట మాట వింటే మాత్రం గుడిలో ఎల్లమ్మ బొమ్మ గుర్తుకస్తది. మనిషి మోటుగా ఉన్నా అమాయకంగా ఉన్నది. పోరాడి పోరాడి అలిసిపోయినట్టుంది.

ఆ మాట తీరు, ఖచ్చితం ఎప్పుడో విన్నట్టు అనిపించి పరీక్షగా చూసిన. అప్పుడు గుర్తు కచ్చింది. ఆమె ఈమెనేనా అని తర్కించి చూసిన. ముదురు రంగు నేత చీర. కాళ్లకు కడియాలు. మెడల గుండ్లు. చెవులకు కత్తెర పైనీలు. మల్లెమొగ్గ ముక్కుపుల్ల. మొఖం సామ నలుపు, కోలగావున్నా నిండుగా ఉంది.

ఆమె ఆమెనేనా అని తర్కించుకుని అవునని నిర్ణయించుకుని తలెత్తి చూసేసరికి మందిలో కలిసిపోయింది. "అరే... ఎంత మార్పు' అనుకున్న. నాకు బాగా గుర్తు. రెండు మూడేండ్లు దాటలేదు. నా అంచనాలకు భిన్నంగా ఆమెలో నవ్వు చూసిన. కాగితాలు ఆమె చేతికి ఇచ్చిన్నాడు నల్ల తుమ్మ పుల్లలా ఉండేది.

మొదటిసారి చూసింది కూడా బాగా గుర్తు. అప్పుడు కూడా కొంత అటు ఇటుగా బక్కపలుచగానే కనిపించింది. ఆ రోజు అర్ధరాత్రి దాటినంక తలుపు తట్టింది. అప్పటికింకా నేను నిద్రపోలేదు. ఒక కేసు గురించి ఆలోచిస్తున్న. జలియన్‌వాలాబాగ్ తర్వాత అంతటి భయానకమైన కేసును చదువుతున్న. చదువుకునే పిల్లలకు రాజకీయాలెందుకని నా ఆలోచన. తలుపు తెరిచి చూస్తే ఆమె. ఎవలైనా ఉన్నరా అని చూసిన ఒక్కతే, ఉంది.

'ఏదో ఆపదలో ఉన్నట్టున్నవు. ఎవరమ్మ నువ్వు' అడిగిన. నేను అప్పుడప్పుడే పైకస్తున్న లాయర్‌ను. నేను నల్లకోటు వేసినంక కోటు దులిపి గోడకు యాలాడదీసుకున్నోళ్లు చాలామంది ఉన్నరు. ఏదో కుట్ర పని నన్ను దెబ్బ తియ్యాలని చూస్తున్నరు. అందుకే నా జాగర్తల నేనున్న. ఆమెను బయటనే నిలబెట్టిన.

'ఎందరున్నా అనాథను... వంచితను భ్రష్టను... పతిసర్పదష్టను' అన్నది.

ఆ కంఠం కంచు మోగినట్టుంది. ఆమెను చూడకుంట మాట వింటే మాత్రం గుడిలో ఎల్లమ్మ బొమ్మ గుర్తుకస్తది. మనిషి మోటుగా ఉన్నా అమాయకంగా ఉన్నది. పోరాడి పోరాడి అలిసిపోయినట్టుంది.

'అయితే పోలీస్ స్టేషన్‌కు పో... ఇక్కడికి కాదు' అన్న.

ఆమె అంతే స్థిరంగా 'కేసుకో రక్షణకో అయితే అటే పోదుంటిని' అన్నది.

'అయితే ఎందుకు మరి' అడిగిన.

'విడాకుల కోసం' అన్నది.

అర్ధరాత్రి పూట అట్ల ఒంటిగా వచ్చి విడాకులు అడుగుడు నాకు విచిత్రంగా అనిపించింది. ఏదో ఆవేశంలో వచ్చిందనుకున్న. పొద్దున రమ్మని తలుపులు ఏసుకున్న. అంతటితో ఆమెను మరిచిపోయిన.

తెల్లారి తలుపు తెరువంగనే ఎదురయింది. రాత్రంతా అక్కడనే జాగారం చేసినట్టుంది. జుట్టు చెదిరి ఉంది. కండ్లు ఎర్రబడ్డయి. చలికి వణుకుతుంది. రాత్రిపూట సరిగ్గ కనిపించలేదు కాని మనిషి బక్కపలుచగా ఉన్నా కండ్లల్ల చెప్పలేని తేజం. వనవాసం వచ్చిన సీతమ్మలా ఉంది.

ఇంట్లకు పిలిచి కూర్చోమని చెప్పిన. బిడియం ఎక్కువ ఉన్నట్టుంది. కుర్చీలో ఒదిగి ఒదిగి కూర్చుంది.

లాయర్‌గా వివరాలు అడగడానికి ముందు ఒక సైక్రియాటిస్ట్‌లా వ్యక్తుల్ని చదవడం నా హాబీ. ఇట్ల చదవడం నాకు బాగా ఉపయోగపడింది కూడ్గా. వ్యక్తులను చదివే క్రమంలో ఒక్కోసారి ఫీజు ఇయ్యలేరన్న అనుమానం వచ్చినపుడు నాతో కాదని పంపిన.

ఏమిటని అడిగిన. భారతం ముందటేసింది. నాల్గు మాటలల్ల సూటిగ జెప్పుమని అందామనుకున్న. కాని మొదలువెట్టుడు పెట్టుడే తండ్రి తనను అమ్ముకున్నడంది. తండ్రి అమ్ముడు పోవడానికి ఆమె విడాకులకు సంబంధం ఏమిటో తెలువలేదు. అదే అడిగితే 'డబ్బు తీసుకుని ఇష్టం లేని పెండ్లి చేసిండని' చెప్పింది.

కన్యాశుల్కమా అంటే కాదంది. అమ్ముకున్నడా అంటే కాదు అమ్ముడు పోయాడంది. ఈ రెండింటికి భేదమేమిటో తెలిసిరాక రెండు ఒక్కటే కదా అన్న. తిక్కమనిషి లాగుంది. కానే కాదన్నది.

'చదువుకున్నోడు... చాల్‌బాజిగాడు. నన్ను ఎక్కిరిచ్చుడే గాదు. బానిసలెక్క చూస్తండు' అన్నది.

హక్కులు, బానిస, పోరాటాలు అనే పదాలే నాకు గిట్టయి. సంసారమన్నంక సదురుకపోవుడు తప్పది గదా అనుకున్న. భార్యాభర్తల మధ్య బానిస ఏంది అనుకున్న.

'సార్... ఎంత ఖర్చయినా సరే! నాకు విడాకులు కావాలె' అన్నది.

'ఇంత చిన్నదానికేనా... సర్దుకపోవాలమ్మా...' అన్న.

'ఆత్మగౌరవం చిన్న ముచ్చటనా సార్... పెండ్లయ్యేనాటికే ఇద్దరికి ఇద్దరేసి పిల్లలు. వాళ్లు ఎప్పుడూ కలువలేదు. వాళ్ల ఇష్టాఇష్టాలు గూడా కలువలేదు. ఎప్పుడు కొట్లాటనే' అన్నది. ఆత్మగౌరవం అంటే నాకు మంట. అది సోమరిపోతులు అనే మాట అని నా అభిప్రాయం.

నాకు ఏదో గుర్తుకచ్చింది. 'జలియన్‌వాలా బాగ్ అను సవతి పిల్లల ఫైలును తెచ్చి ఆమె ముందుంచిన. అందులో నాలుగు వందల మంది పిల్లల పోటువలున్నాయి. పోటువలను గుండెకత్తుకుని ఎక్కెక్కి ఏడ్చింది.

హిందూ వివాహ చట్టం 1955 సెక్షన్ 13 కింద క్లాజ్ 1 సబ్ క్లాజ్(ఎ)లో ముందుగా వరకట్నం కింద కేసు నమోదు చేయాలనుకున్న. కాని ఎక్కడా, ఎప్పుడూ కట్నం తెమ్మన్నట్టు వేధింపులు లెవ్వు.

"అమ్మా... నువ్వో అబద్ధమాడాలి" అన్న ఆమె ఆమె లోతును గుంజుకుంటు.

"ఎందుకు" అడిగింది.

"విడాకుల కోసం" అన్న.

"ఏమిటి" అడిగింది.

"వరకట్నం తెమ్మని హింస పెట్టినట్టు

అబద్ధమాడాలె. అత్తమామల మీద ఆడబిడ్డల మీద కేసు పెట్టాలె. సచ్చినట్టు నీకు విడాకులిత్తరు" అన్న. అట్ల కేసు పెట్టుడు నాకు గూడా సులభం.

విచిత్రం. ఆమె ఒప్పుకోలేదు. అబద్ధమాడనంది.

'అబద్ధమాడకుంటే విడాకులు రావు. అదే మా వృత్తి' అన్న.

"నాకు స్వేచ్ఛగా బతికే హక్కు లేదా", అడిగింది. ఈ హక్కులంటే నాకు మరీ మంట. శాతగానోళ్లనే పదం ఇది.

"ఎందుకు లేదు. పెళ్లయ్యేంతవరకే... తర్వాత కలిసి బతకాల్సిందే" అన్న సముదాయిస్తున్నట్లు.

'ఇష్టం లేకున్నా...' అడిగింది.

"నువ్వు భారతనారివమ్మా... కొద్దిగా ఓర్చుకోవాలె. నీ చుట్టూ ఎన్నో జీవితాలు అల్లుకున్నయి గదా! నీకు విడాకులు కావాలంటే వాళ్లు ఒప్పుకోవాలె' అన్న.

నావైపు కోపంగా చూసింది. 'నెమలికండ్ల నీళ్లు ఆటగానికి ఏం ముద్దు' అడిగింది.

ఎంతసేపూ కుటుంబాన్ని ఆత్మగౌరవ సమస్యతో చూస్తుంది ఆమె. అదే తంటా. 'కలిసి నడుస్తున్నప్పుడు కాలు తలుగచ్చు, చేయి తలుగచ్చు. కలిసి బతుకుతున్నప్పుడు ఒగటి ఎక్కువ గావచ్చు ఒకటి తక్కువ గావచ్చు. కంట్లో నలుసు పడితే కన్నుగుడ్డును పీకుడేనా... ఎలుకలున్నయని ఇంటికి అగ్గి పెట్టుడేనా..సర్దుకుంటే పోయేదే' అనుకున్న. మనుషులను చదువుడు నాకే వచ్చుననుకున్న. ఆమెకుగూడా వచ్చేట్టుంది. నా మొఖాన్ని చూసి నాకు మాత్రమే అర్థమయ్యేటట్టు విరక్తిగా నవ్వింది.


నేను ఇబ్బందిగా కుర్చీలో కదిలిన. ఎన్నో కేసులు చూసిన. ఇట్ల ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. ఏం మాట్లాడాలో తెలువక వారం తర్వాత వచ్చి కలువుమన్న.వారం ఎందుకని అడుగుతుందనుకున్న. ఆ ప్రశ్నకు నా వద్ద సమాధానం లేదు. కాని ఆమె అడుగలేదు. మౌనంగా వెళ్లిపోయింది. నాకు తృప్తినిచ్చిన విషయం ఏమిటంటే ఆమె నన్ను పూర్తిగా నమ్మింది.

ఆమె వెళ్లిన తర్వాత అనిపించింది.నాతో కాదని చెప్పలేకపోయానా అని. కొంతసేపు ఆలోచిస్తే అలా చెప్పకపోవడమే మంచిదనిపించింది. చీటికి మాటికి విడాకులంటే ఇప్పటికి దేశంల ఒక్క సంసారం నిలువది.నాతో కాదని చెప్పితే ఇంకో లాయర్ దగ్గరికి పోవచ్చు. అతడు పట్టువట్టి విడాకులు ఇప్పియ్యవచ్చు. కొన్ని రోజులు నానవెడితే వాళ్లే కలిసిపోతరనుకున్న.

వారం గడిచింది. ఈ వారంలో ఆమె నాకు ఎప్పుడూ గుర్తుకు రాలేదు. ఆ వారంలో నేను సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న. జనాభాకు సరిపడ పంటలు ఎట్లా పండించాలో రైతులతో మీటింగ్ పెట్టిన. అప్పుడు అమెరికా నుండి గోధుమలు తెచ్చే పడవ కోసం దేశం మొత్తం ఎదురుచూసుడు ఇష్టంలేక స్వామినాథన్‌కు ఉత్తరం రాసిన. సమస్త ఆహార పీడనలకు హరిత విప్లవం ఒక్కటే మార్గమని పెద్ద వ్యాసం రాసిన.

సరిగ్గా వారం తర్వాత వచ్చిందామె. ఈసారి మొదటిసారి వచ్చినప్పటి ఉద్విగ్నత నే ఉంది. ఈమె పుట్టుకనే ఇదా అన్నంత ఆవేశంగా ఉంది. నుదుటి మీదనో చేతి మీదనో గాయాల కోసం వెదికిన. నా చూపులను అప్పుడే పట్టేసింది.

'గాయాలు గుండెకున్నయి. ఒక్కటి



మొదటిసారి ఎంత ఓపికగా తిరిగి వెళ్లిందో ఆరోసారి అంతే ఓపికగా నా వద్దకు వచ్చింది. నాకు కొద్దిగ కోపమచ్చింది. నా భావన ఏమిటో ఈమెకు ఇంకా అర్థం కాలేదా అనుకున్న. ఇంత అమాయకంగా ఉందేమిటి అనుకున్న. మరో రెండుసార్లు తింపిన.

రెండు గాదు వందలు' అన్నది.

మామూలుగా అయితే నేను పొద్దున క్లయింట్లతో బిజీ. మధ్యాహ్నందాకా కోర్టు. వచ్చి పడుకుంటే అయిదుదాకా రెస్ట్. అయిదు తర్వాత ఆఫీసుకస్త. ఏడుదాక రాసుకుంట. అప్పుడే తీరికగా టైం దొరుకుతది. క్లయింట్లు ఎవ్వరు రారు. నా పని తీరు రోజూ పరిశీలించినట్టు అయిదు తర్వాత ఆఫీసుకు వచ్చింది ఆమె.

ఆమె మాటలకు ఉలిక్కిపడ్డ. రోజులు గడిస్తే ఆవేశం చల్లారుతుందనుకున్న. కాని మరింత ఎక్కువైంది.

"ఇప్పుడు ఎక్కడుంటున్నవు మరి" అడిగిన.

'ఇంట్లోనే... ఆయనతోనే' అయిష్టంగా చెప్పింది. ఆమె ప్రతి మాట నాకు ఆశ్చర్యంగానే ఉంటుంది. 'అతనికి తెలుసునా' అన్న అనుమానంగా.

'తెలుసు. కలిసే ఉందామంటున్నడు. తెలిసినోళ్లతో చెప్పిస్తున్నడు' అంటూ మరింత భారతం చెప్పింది. అన్నేండ్ల సంసారంలో రెండు మూడేండ్ల ఎడబాటు లేదు. అతనికి రోగాలు కూడా లెవ్వు. విడాకులు కోరడానికి బలమైన కారణం ఏది దొరకడం లేదు.

టార్చర్ కింద కేసు పెట్టొచ్చు. మెంటల్ టార్చర్. కానీ ఆమెకు ఆమెగా ఉద్వేగపడటం తప్ప అతడు ఏనాడూ ఆమెను ఉద్రేకపరిచిన సాక్ష్యం లేదు. ఆమె ఆరోపిస్తున్నట్టు కష్టపడి సంపాదించిన డబ్బును అతడేం దుబారా చేయడం లేదు. ఇంటికే ఖర్చు పెడుతున్నాడు. కాకుంటే ఆమె అభిప్రాయాన్ని లెక్కలోకి తీసుకోకుండ. ఈ వివరాలన్ని ఆమె చెప్పిన విషయాలనుబట్టి తెలుస్తుంది.

ఒక విచిత్రం ఏమిటంటే విడాకుల కోసం వచ్చేవాళ్లు ఎవలైనా విడిపోయినంక వస్తరు. ఆడవాళ్లయితే పుట్టింట్లోనే ఉంటరు. ఈమె కలిసి కాపురం చేస్తూ విడాకులంటుంది. 'ఏదైనా మెంటల్ కేసు కాదుగదా' అనుకున్న 'ఏదైతేంది... వండక వడివెడితే ఉండక వాడే పోతడన్నట్టు' నాలుగుసార్లు తిప్పితే సాలు. ఐదోసారి రమ్మన్నా రాదు' అనుకున్న. అట్లనే చేసిన. వారం వారం వాయిదా. ఆరుసార్లు అట్లనే తింపిన.

ఈ నెలరోజులు ఇల్లు రిపేరులో పడి క్షణం తీరిక లేదు. ఇల్లు పెద్దది. అవ్వా నాయిన తాతా తమ్ముడు అన్నా అక్కా పిల్లా జెల్లా. మనిషికో మాట. ఎవ్వల మనసు నొవ్వకుంట ఇల్లు రిపేరు చెయ్యాలె. ఒకలు డంగు సున్నమంటే ఒకలు కాల్చిన సున్నమంటరు. ఒకలు వాసమంటే ఒకలు దూలమంటరు. వద్దంటే అలిగి పంటరు. ఇంటికి సున్నమేసేసరికి తలపాణం తోకకచ్చింది.

మొదటిసారి ఎంత ఓపికగా తిరిగి వెళ్లిందో ఆరోసారి అంతే ఓపికగా నా వద్దకు వచ్చింది. నాకు కొద్దిగ కోపమచ్చింది. నా భావన ఏమిటో ఈమెకు ఇంకా అర్థం కాలేదా అనుకున్న. ఇంత అమాయకంగా ఉందేమిటి అనుకున్న. మరో రెండుసార్లు తింపిన. ఈసారి రేపు మాపని దగ్గరి వాయిదలు పెట్టిన. అయినా ఓపికగా వచ్చింది.

ఎంత బలమైన కోరిక లేకుంటే ఇన్నిసార్లు ఓపిగ్గా వస్తదా అన్న తర్కం నాలో మొదలైన చివరిసారి ఆమెను సానుకూలంగా, కొంత ఓపికగా చూసిన. నా కళ్లను నేను నమ్మలేకపోయిన. ఆమె ఒంటినిండా వాతలు. బహుశా ఆమె భర్త కొట్టాడనుకున్న. నాకు జాలి, అంతకుమించి ఆవేశం కలిగింది. కాని ఆమె సమాధానం విని కాళ్లు చేతులు సల్లవడ్డయి.

'శిక్షించుకోవడం కూడా ఒక తప్పే' అన్న.

'పరాజితను. అసహాయురాలిని. అంతకంటే ఏంచేయగలను మీరు ఎన్నిసార్లు నన్ను తిప్పుకున్నరో లెక్క చెప్పగలను' అంటూ గాయాలవైపు చూసుకుంది. ఆమె మాటల్లో ఎక్కడా అసహనం లేదు. కోపం అంతకంటే లేదు. నా దగ్గరికి రావడం దినచర్యలో ఒక భాగంగా చేస్తున్నట్టనిపించింది.

ఆమెను చూస్తుంటే మొదటిసారిగా యుద్ధంలో సైనికుడు గుర్తుకచ్చిండు.

మారుమాట్లాడకుంట సంతకం తీసుకుని కేసు ఫైల్ చేసిన.

మొదటిసారిగా ఆమె ఊరు పేరు తెలుసుకున్న ఆ ఊళ్లో నాకు తెలిసిన బంధువులు మిత్రులు చాలా మంది ఉన్నరు. ఇది నాకు ఉపయోగకరం అనుకున్న. ఆమె గురించి తెలుసుకోవడం చాలా సులభం. 'ఈమె కోరిక నిజమే అయితే ఏడాది లోపల విడాకులిప్పిస్త' అనుకున్న.

కేసు పుటప్, ఆమె భర్తకు నోటీసు జారిలో కొంత లేటయింది. అప్పటికి ఊర్లో చిన్న చిన్న కొట్లాటలు, పంచాదులు. పిలిపించుడు మాట్లాడుడు ఒప్పించుడుతో ఆ పని పక్కకు పోయింది.

నోటీసు అందుకున్నరోజే భర్త పరిగెత్తుకుని వచ్చిండు. మనిషి తెల్లగా ఎత్తుగా, అందంగా ఉన్నడు. మాటా మర్యాద తెలిసిన వాడులాగున్నాడు. మనిషిని చూస్తే బాగానే సంపాదిస్తున్నవాడిలా ఉన్నడు. చేతికి ఉంగరాలు, మెడల చైను, బ్రాస్‌లెట్, ఖరీదైన సూటు. వెంట మామిడిపళ్లబుట్ట తెచ్చిండు.

వీరిద్దరినీ చూసినవాళ్లెవరూ భార్యభర్తలనరు. ఎంతో పరిచయమున్నవాడిలాగా కలుపుగోలుగా మాట్లాడిండు. అతనితో మాట్లాడుతుంటే ఆమె చెప్పిందంతా తప్పే అనిపించింది. మాటతీరు కూడా వేరుగా ఉంది.

'పిచ్చిమాలోకమండీ లాయర్‌గారూ... ఆవిడ మాటలేం పట్టించుకోమాకండి... సంసారమన్నాక ఎవరో ఒకరి ఆలోచనతోనే కదండీ నడిచేది. తాను బాధ్యత తీసుకోదు. నన్ను నమ్మదు. పిల్లలున్నారు. నాలుగురాళ్లు సంపాదించుకుంటెనే గదండీ వారికి భవిష్యత్తు... తను ముందుకు రాదు. నన్ను రావద్దంటుంది' అన్నడు.

మాటల మధ్య మా బంధువుల పేర్లు చెబితే 'అయ్యయ్యో... వాళ్లంతా నా మిత్రులేనండి... మా కోటిగాడికి బావగారంటే నాకు కూడా బావగారే మీరు' అంటూ వరుసలు కలిపి అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడించిండు.

వెళ్తూ వెళ్తూ 'లాయర్‌గారండీ... మా కాపురాన్ని మీరే దీవించాలండీ' అన్నడు.

మనిషిలో అనుమానించాల్సిన లోపాలేవీ కనిపించలేదు. రెండుసార్లు కన్సీలియేషన్‌కు పిలిచిన. చెప్పిన చోటికి చెప్పిన సమయానికి ఒక్కనిమిషం అటు ఇటు కాకుండా వచ్చేవాడు. ఓపికగా కూసుండేవాడు. ఆమెకే టైం ఉండేది కాదు. వచ్చినా ఒక్కటే మంకుపట్టు.

ఇట్లా ఏడాది గడిపిన. నా మీద అతనికి పూర్తి నమ్మకం ఏర్పడ్డది. వచ్చినప్పుడల్లా ఏదో ఒకటి తెచ్చేవాడు. ఈ లోపల వీళ్ల కాపురం గురించి మా బంధువులను తెలుసుకున్న. మనిషికో రకం చెప్పిండ్రు. ఎవరు ఎట్ల చెప్పినా ఇద్దరిని కలుపాలన్నదే వాళ్ల అభిప్రాయం.

'విడగొట్టుడు మాత్రం నా అభిప్రాయమా...నడువని' అనుకున్న. ఆ పని వాళ్ళకే చెప్పిన. ఊర్లెదూర్లె ఏదో ఒకటి చెయ్యిమన్న.

వాళ్ళు చెప్పెంత చెప్పిండ్రు. ఇద్దరిని కూసుండబెట్టి ఏదో మాట్లాడిండ్రు. నాల్గు రోజులు కాంగనే ఎప్పటిచిప్ప ఏనుగులనే.

నడిచేంత నడిచిన. నడువనినాడు చేతులెత్తిన. సాక్ష్యాలు సరిగా లేవని కేసు కొట్టుడు పోయింది.

ఏడాదిదాకా ఆమె కనిపించలేదు. నెలా రెండు నెలలు ఆమె గుర్తుకచ్చినా మరిచిపోయిన. అతడు కూడా కనిపించలేదు. అప్పుడు ఊర్లో నీటికొరత. బోర్లు వేస్తుంటే మాకంటే మాకని కొట్లాట. అందరిని ఒప్పించుడు, మెప్పించుడు.

ఒకనాడు రెండిండ్ల మధ్య బాయి పంచాది. పార్టీలను కూర్చోబెట్టి మాట్లాడుతుంటే మళ్లీ వచ్చింది ఆమె. చూసి ఆశ్చర్యపోయిన. నా అంచనా ప్రకారం అప్పటికి వాళ్లిద్దరు కలిసిపోయి ఉండాలి. ఆమెను చూస్తే అలా అనిపించలేదు. మనిషి మరింతగా స

ఒకనాడు మళ్లీ వచ్చింది. చెప్పెదంతా చెప్పింది. చాటభారతం ముంగట వెట్టింది. "తను చెప్పుడే గని చెయ్యడు సార్...అన్ని అబద్ధాలె, మాట మీద నిలబడడు. ఇక్కడ మాట్లాడింది ఇంటికి పొయ్యేదాక ఉండది" అన్నది. "సారీ సార్... ఈసారి మాట తప్ప. తన కొరకే జీవిస్త" అన్నడు.

న్నబడ్డది. అయినా ఆమెలో ఉద్వేగం తగ్గలేదు. తన బాధలను ఓపిగ్గా చెప్పింది.

నేను కొత్తగా విన్నట్టు ఆమెను గుర్తుపట్టనట్టు. ఓపికగా విన్న.

కేసు రిఓపెన్, నోటీసు, కాంప్రమైజ్ ప్రయత్నం, కన్సీలియేషన్, ఇద్దరితో మాట్లాడ్డం. మునుపటిల్లా ఒప్పించాలని ప్రయత్నించడం. ఊర్లె పంచాది. ఒప్పందాలు. కులసంఘం తీర్పు. సర్దుబాటు. మళ్ళ ఎప్పటిలెక్కనే. ఏండ్లు గడిచినయి. నేను ఆమెను మరిచిపోయిన.

ఒకనాడు మళ్ళీ వచ్చింది. చెప్పెదంతా చెప్పింది. చాటభారతం ముంగట వెట్టింది. "తను చెప్పుడే గని చెయ్యడు సార్...అన్ని అబద్ధాలె, మాట మీద నిలబడడు. ఇక్కడ మాట్లాడింది ఇంటికి పొయ్యేదాక ఉండది" అన్నది. "సారీ సార్... ఈసారి మాట తప్ప. తన కొరకే జీవిస్త" అన్నడు.

ఆమె వినలేదు. ఒప్పిస్తానని అతడు తోలుకపోయిండు. ఏం జరిగిందో ఏమో కేసుకు ఆమె రెండుసార్లు అటెండ్ కాలేదు. కేసు క్లోజయింది. ఇద్దరు మంచిగుంటే సాలుగదా అనుకున్న. ఎవలెట్లుంటే నాకేంది. బొబ్బలేకుంటే సరే. కాలం నడుస్తనే ఉంది.

ఊరిలో కొత్త కొత్త నిర్మాణాలు. పర్మీషన్లు, భూముల కొట్లాట. నిర్వాసితులు, జనాభా కూడా పెరిగింది. అవసరాలు పెరిగినయి. ఈ గొడవలో పడి ఆమెను పూర్తిగా మరిచిపోయిన. అప్పుడప్పుడూ మా బంధువులు కలిసినప్పుడు వారే గుర్తు చేసిండ్రు. ఇద్దరు అట్లనే గీసులాడుకుంటున్నరట. పిల్లలు గూడా పెద్దగైనరట.

ఒకనాటి తుఫాను రాత్రి కరెంటు లేదు. కుండపోత వర్షం. నేను లాన్‌లో నిలబడి వర్షాన్ని చూస్తూ లాభనష్టాలను అంచనా వేస్తున్న. మెరుపులో మెరుపులా ఆమె కనిపించింది. వెంట నలుగురు పిల్లలున్నారు. ఇద్దరు ఆడ. ఇద్దరు మగ. పెద్దవారే. పెండ్లీలు కూడా అయినయట. ఆమెనే పరిచయం చేసింది. విచిత్రంగా వాళ్ల మొఖాల్లో రక్తం సుక్కలేదు. ఎవరో పీల్చుకున్నట్టు పిడ్సగట్టుకపోయింద్రు.

ఈసారి ఇంకేదో కేసు అనుకున్న. ఆమె మళ్లీ మొదలుపెట్టింది. చెప్పిన భారతమంతా చెప్పి 'విడాకులు కావాలి సార్' అంది. నేను షాకయిపోయిన.

'పిల్లలు పెద్దవారైపోయింద్రు. పిల్లలకు పిల్లలు. ఇప్పుడు విడాకులేమిటమ్మా' అన్న.

మనిషి మరింత బలహీనంగా తయారయింది. గొంతు మాత్రం అదే గంభీరం. కంచు మోగినట్టే. "అదే సార్... నా బాధ. ఎలాగూ నా బతుకు నాశనమైపోయింది. వీళ్లన్నా బాగుపడాలని..." అన్నది.

పిల్లలు తల్లిలాగే బిడియస్తులు. ఒదిగి కూర్చున్నారు.

'చూడమ్మా... ఇన్నేండ్లు తండ్లాతున్నవు. కోర్టుల వెంట తిరుగుతున్నవు. యాష్టకు రావడం లేదా' అన్న.

ఆమె నన్ను పిల్లలను చూసి నవ్వింది. నవ్వుతూ 'సార్... నేను కొట్లాడుతలేను. యుద్ధం చేస్తలేను. కొట్లాడితే యాష్ట ఉంటది. యుద్ధం చేస్తే గెలుపు ఓటములుంటయి. విముక్తికోసం పోరాటం చేస్తున్న. ఇందులో గెలుపే తప్ప ఓటమి ఉండది' అన్నది. ఆమె దృఢ నిశ్చయం చూసినంక నాకు ఏమనాలో తోచలేదు. ఈ వయసులో ఆమెకు తోడు ఎంత అవసరమో చెప్పిన. ఆమె గాదు... పిల్లలే ఒప్పుకోలె.

'నీ భర్త ఒప్పుకుంటడా' అడిగిన.

'బానిసల్ని ఎవలు వదులుకుంటరు' ఆమె అన్నది. నాకనిపించింది. ఇది మురిగిపోయిన కేసని. ఇప్పటికే లేటు చేసిన్నని. ఎంటనే సాక్ష్యాలు వెట్టిన. అంత నా చేతుల పనేనాయె. గృహహింస చట్టం ఉండనే ఉండె. ఆరె నెల్లల్ల కాగితాలు చేతుల వెట్టిన. పెడుతూ పెడుతూ 'ఇగ నీ పనైంది. నువ్వు బాగుపడవు. ఇంతకన్నా హీనంగా బతుకుతవు. అప్పుడు నీకు దిక్కుండదు. దీపముండదు' అన్న.

ఇప్పుడు తెలిసింది నాకు. నేను అనుకున్నది తప్పని. ఇప్పుడు నేను జేయాల్సింది ఒకటుంది. అది ఏంటిదంటే ఆమె భర్తను చూడాలె. అతని బతుకును చూడాలె. నాకో గొప్ప నమ్మకం. అతడు కూడా గౌరవంగానే బతుకుతాడని. అంతకు మించి ప్రశాంతంగా. •